
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## స్వచ్ఛ హైదరాబాదే కావాలా ..!

**- స్వచ్ఛ తాండూరు వద్దా.. ? - సామాజికవేత్త రాజ్‌గోపాల్ సారడా**

**తాండూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** స్వచ్ఛ హైదరాబాదే కావాలా .. స్వచ్ఛ తాండూరు వద్దా.. అంటూ తాండూరు సామాజిక వేత్త రాజ్‌గోపాల్ సారడా గురు వారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. 100శాతం మురుగు శుద్ధి వసతి కలిగిన నగరం కానున్న హైదరాబాదు అంటూ వచ్చిన పోస్టర్లపై ఆయన పై విధంగా స్పందించారు. కేవలం హైదారా బాదులోనే మనుషులు నివసిస్తున్నారా.. ? తాండూరులో ప్రజలు నివసించడం లేదా అంటూ ప్రశ్నించారు. హైదరాబాదు మురుగుకు మాత్రమే శాశ్వత పరిష్కారం ఉండాలి.. తాండూరు కు మాత్రం ఉండకూడదా అన్నారు. తాండూరు ప్రాంత పరిస్తితి దిన దినానికి దిగజారి పోతుందన్నారు. ప్రభుత్వ ఖజానాకు అధిక ఆధాయం కల్పించేది తాండూరు అసెంబ్లీ నియోజకవర్గమే నని, అలాంటి తాండూరుకు పాలకులు, అధికారుల లోపభూ యిష్ట విధానాల వల్ల నేటిక మురుగు నీటి శాశ్వత పరిష్కారం లభించకపోవడం అత్యంత దారుణమని అన్నారు.

## మహిళను బైక్‌తో ఢీకొట్టిన ఘటనలో ఒకరి మృతి

**కోట్‌పల్లి, నవంబరు 16, ప్రభాతవార్త :** అతివేగంతో బైక్‌పై వెళ్తూ ఓ మహిళలను ఢీకోని వ్యక్తి తీవ్ర గాయాలు అయి చికిత్స పోందుతూ మృతి చెందిన సంఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన దూదేకుల చందుపాష (47) మోత్కుపల్లి గ్రామం నుంచి తన పనుల నిమిత్తం కోట్‌పల్లికి బయలు దేరాడు. తిరిగి మోత్కుపల్లి గ్రామానికి వస్తున్న సమయంలో రాంపూర్ అజీదాబ సమీపంలో రాంపూర్ గ్రామానికి చెందిన అంజమ్మ వయస్సు 40, తన వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళి పనులు ముగుసుకోని తిరిగి వస్తుండగా చందుపాష బైక్‌తో అమెను బలంగా డికోని రోడ్డుపై పడ్డారు. దీంతో అమెకు త్రీవ గాయాలు అయ్యాయి. చందుపాషకు కుడా రోడ్డుపై పడటంతో తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పోందుతూ సాయంత్రం మృతి చెందాడు, అంజమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్రవంతి పేర్కొన్నారు.

# అప్పుడెట్లుండే ఇప్పుడు ఎట్లుంది

**-మోసపోతే ఘోసే -బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : మంత్రి కెటిఆర్**


రోడ్‌షోలో మాట్లాడుతూన్న మంత్రి కేటిఆర్



**మర్పల్లి నవంబర్ 16 ప్రభాతవార్త :** 65 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రన్ని అదోగతి పాలు చెశారని 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఇప్పుడు ఎలా ఉంది అని ఐటి శాఖ మంత్రి కేటిఆర్ అన్నారు. గురువారం మర్పల్లి మండల కేంద్రంలో మంత్రి కేటిఆర్ రోడ్ షోలో పాల్గోన్నారు. మోమిన్‌పేట్, బంటారం, మర్పల్లి నుండి ప్రజలు తరాలివచ్చారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని విద్యుత్, వెసవి వస్తే ఎండిన బోర్లు, చెరువులు, త్రాగు నీటి కోసం పడారాని పాట్లు పాడెవారని కేసిఆర్ వచ్చాక 24 గంటల విధ్యత్ ప్రతి ఇంటికి నల్లా, రైతు భిమా, రైతు బందు, ఆడపిల్లల పేళ్ళికి కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, పలు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రజా సంక్షేమం గ్రామాభివృద్ధిపై సోయి లేని కాంగ్రెస్ ఓక్క చాన్స్ ఇవ్వండి రాష్ట్రన్ని ఓరగ బెడతాం అని అంటున్నారని. కన్న తల్లికి తిండి పెట్టాలేనోడు పిన్న తల్లికి గాజులు చెయిస్తా అన్నట్లుగా ఉందని 200 వందల రూపాయల ఫించన్ ఇయ్యనోడు ఇప్పుడు 5000 ఇ స్తాం అటే నమ్ముతారా అని వారు ప్రశ్నించారు. మండలలు గిరిజన తాండాలను పంచాయితిలు గా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని వారు అన్నారు. ఓటుకు నోటుకేసులో పట్టుబడి ప్రస్తుతం సిట్లు అమ్ముకుంటున్న రేవంత్‌రెడ్డి కుడా ముఖ్యమంత్రి అవతాడంటా అని అన్నారు. వికారాబాద్ లో ప్రభుత్వ డిగ్రి కళాశాల మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఎర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందేనని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్‌ను మరో సారి గేలిపిస్తే మరెంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం ఎంపి రంజిత్ రెడ్డి, మంత్రి మహేందర్ రెడ్డిలు మాట్లాదుతూ.. ఎల్లావెలలో అందరికి అందు బాటులో ఉంటు ప్రజా సంక్షేమం గ్రామాల అభివృద్ధికి పాటు పడుతున్న మెతుకు ఆనంద్‌కు ఓటు వేసి గేలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి లలితరమేశ్, జడ్‌పిటిసి మథుకర్, ఎప అధ్యక్షులు మోహన్ రెడ్డి, సినియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా పార్టి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు గప్పార్, నాయకలు నాయబ్ గౌడ్, మధు, శ్రీనివాస్, ఆశోక్, మిత్ర వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మోమిన్‌పెట్, బంట్వారం సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గోన్నారు.

# రేవంత్‌రెడ్డి రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం

**-మంత్రి మల్లారెడ్డిపై విరుచుకుపడ్డ నేతలు**


రోడ్ షోలో పీసీసీ అధ్యక్షుడు రేవందర్‌రెడ్డి


రోడ్ షోకు హాజరైన, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

**మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త ః**
పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం మేడ్చల్‌కు విచ్చేయడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ తరపున ప్రచారం కార్యక్రమంలో భాగంగా గురువారం మేడ్చల్ పట్టణంతో పాటు జవహర్‌నగర్‌లో రోడో షో కార్నర్ మీటింగ్ నిర్వయించారు. ఈ రోడ్ షో కార్యక్రమాల్లో బారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు రేవంత్‌రెడ్డి ప్రసంగం వినడానికి గాను ఇతర పార్టీలకు చెందిన నాయకులు కూడ పాల్గొన్నారు. కాగా మేడ్చల్ ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి గతంలో రేవంత్‌రెడ్డిపై బారీ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రోడ్ షోలో ముందుగా మంత్రిపై రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శ గుప్పిస్తాడనుకుని అనుకోగా, మంత్రి మల్లారెడ్డిపై ఆయన ఘాటుగా స్పందించకపోవడం గమనార్హం. ప్రభుత్వంపై, కేసీఆర్ తీరుపై, ఆయన కుటుంబీకులపై మండి పడ్డ రేవంత్ మంత్రి మల్లారెడ్డిపై అంతగా స్పందించలేదు. కాని అభ్యర్థి వజ్రేష్ యాదవ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మాత్రం మల్లారెడ్డిపై తీవ్ర పదజాలంతో దుమ్మెత్తి పోశారు. మంత్రి మల్లారెడ్డిని కబ్జాకోరుగా, దగా కోరు నాయకుడిగా, కౌన్సిలర్లు, సర్పంచ్‌ల సీట్లు, ప్రజా ప్రతినిదులు సీట్లు అమ్ముకున్న వాడిగా విమర్శలు గుప్పించారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదని, విలేకర్లకు మోసం చేశాడని, సామాన్య ప్రజలకు చేసిందేమి లేదని విద్యా, వైద్యాన్ని దోచుకున్నాడని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా వజ్రేష్ యాదవ్‌కు తోడుగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కీలక నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మద్దతు పలుకడం పట్ల కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. నియోజకవర్గ కేంద్రమైన మేడ్చల్‌తో పాటు జవహర్‌నగర్‌లో మంత్రికి పట్టున్న ప్రాంతంలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ పార్టీకి ఊతమిచ్చిందని పలువురు నాయకులు చర్చింకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ సాయిపేట శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, కౌన్సిలర్ చాపరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, పోచయ్య, రజనీ లింగం, బిపిటి రాజు, యూసుఫ్, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డి, రాహుల్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

**-ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌ను సందర్శించి పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్‌కె జైన్, పూర్వాగార్గ్, పోలీస్ పరిశీలకులు నేహాయాదవ్‌ల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 16, ప్రభాతవార్త**
జిల్లాలోని శాసనసభ ఎన్నికలకు సంబంధించి మేడ్చల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్‌కె జైన్, పూర్వాగార్గ్, పోలీస్ పరిశీలకులు నేహా యాదవ్‌లు సందర్శించి పరిశీలించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌ను వారు సందర్శించి పరిశీలించి వారు సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్‌కె జైన్ (మేడ్చల్), పూర్వాగార్గ్ (ఉప్పల్, మల్కాజ్‌గిరి), జిల్లా పోలీసు పరిశీలకులు నేహా యాదవ్‌లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులు బాధ్యతలు సక్రమంగ నిర్వహించాలని వారు సూచించారు. ఈ విషయంలో ఎంసిఎంసి మీడియా సెంటర్‌లో ప్రత్యేకంగ దృష్టి సారించాలన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సంబంధించి పూర్తి వివరాలను కమిటీ సభ్యులు శ్రీనివాస మూర్తిని వారు అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన నగదు, వస్తువులు తిరిగి ఎంతమేరకు ఇచ్చారనే విషయాన్ని వారు అడిగి తెలుసుకున్నారు. స్టాటిక్స్, సర్వేలైన్, వీడియో సర్వేలైన్స్ బృందాల లైవ్ స్ట్రీమింగ్‌ను పరిశీలించి కంట్రోల్‌రూమ్ పనితీరును అడిగి తెలుసుకుని పలు సలహాలు, సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల ప్రకటనలు, జిల్లా మీడియా సర్టిఫికేషన్ చేయనున్నట్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు డిఏవిపి, డిఐపిఆర్ రేట్లు, ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు సోషల్ మీడియా, ఫేక్ న్యూస్, పెయిడ్ న్యూస్ వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు. సామాజిక మాధ్యమాలలో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియాలో సెల్ యాక్టీవ్‌గ పనిచేస్తుందన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తి జరిగే వరకు కొనసాగించాలని ఎలక్ట్రానిక్ మీడియా ,లోకల్ కేబుల్ చానళ్లలో వచ్చే ఆయా రాజకీయ పార్టీల ప్రకటనలు, రాజకీయ ప్రచారాల వివరాలను ఎప్పటికపుడు రికార్డు చేసుకోవాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు ఎస్‌కె జైన్, పూర్వాగార్గ్, నేహాయాదవ్‌లు సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**-ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్**


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

**కొడంగల్ నవంబర్ 16ప్రభాతవార్త**
ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛయుతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ అన్నారు. గురువారం స్దానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్ధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాడల్ కోడ్ అఫ్ కండక్ట్‌కు సంబంధించిన అంశాలపై అభ్యర్ధులు, ఏజెంట్లకు వివరించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్ధులు, ఏజెంట్లు ఫిర్యాదులకు సంభందించి సీ విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రచారాల అనుమతులకు ఇతరాత్ర అనుమతులకు సంభందించి సువిధ యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల అభ్యర్ధులు, స్వతంత్ర అభ్యర్ధులు, ఏజెంట్లతో పాటు ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌కు ఓటేస్తే పేదల భూములు లాక్కుంటారు : మల్‌రెడ్డి రంగారెడ్డి


ప్రచారంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త:**
బిఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేస్తే పేద ప్రజల భూములు గుంజుకుంటారని నియోజకవర్గంలో యాచారం మండలం, ఆదిభట్లలో పరిశ్రమల పేరుతో ఒక్క ఉద్యోగం కూడ ఇవ్వకుండ అదే జరిగిందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలోని జెఎన్నారెం కాలని, అబ్దుల్లాపూర్మెట్, ఇనాంగూడ, నాగన్‌పల్లి, పోల్కంపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ భూములు కేటాయిస్తే వాటిని బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లాక్కుంటుందని విమర్శించారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు న్యాయంగా అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలసిన అవసరం ఉందన్నారు. ప్రచారంలో పార్టీ నాయకులు, ఆయా గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో భారీ చేరికలు...

తెలంగాణ ఉద్యమకారుడు డబ్బీకర్ శ్రీనివాస్ బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామ చేసి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్‌ఎస్‌లో ఉద్యమకారులకు సముచిత స్ధానం లేదని తీవ్ర అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌లో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్ధానం కల్పిస్ధామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీనియర్ నాయకులు బర్ల జగదీశ్వర్, ఇందిరాల రమేష్, కప్పరి లక్ష్మయ్య, చిలుక మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఉధ్యమకారులు

# ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం

**-సభకు ఎంపిపి, వైస్ ఎంపిపిల గైర్హాజరు**

**-మొక్కుబడిగా మండల సమావేశం**



ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:**
ప్రజాసమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చౌదరిగూడ-2 ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. మండల సభకు ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మలు సమావేశానికి హజరు కాకపోవడంతో మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు చౌదరిగూడ-2 ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మాదారం గ్రామంలో విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ యాదగిరి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫర్మర్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వెంకటాపూర్‌లో త్రాగునీరు, విద్యుత్ సమస్యలతో సతమతమవుతున్నామని ఎంపిటిసి రామారావు పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించలేకపోయారు. సమావేశంలో ఎంపిడిఓ అరుణ, ఎంపిఓ నందకిషోర్, సర్పంచులు చిలుగూరి మంగమ్మ, నల్లోళ్ల యాదగిరి, ఎంపిటిసి సభ్యులు కందుల సరళ, బొడ్డు వినోద, నిరుడి రామారావు, కోఆప్షన్ సభ్యులు ఎండి.ఎక్బాల్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం పెంచాలి



ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపిడివో విజయలక్ష్మి అధికారులు, సిబ్బంది

**యాచారం నవంబరు16, ప్రభాతవార్త :** తెలంగాణ సాధరణ ఎన్నికలు 2023లో ఓటు హక్కు వినియోగం పెరిగే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఎంపిడివో విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల్లో అధిక సంఖ్యలో ఓటర్లు హక్కును వినియోగించుకోవాలని ఎంపిడివో విజయలక్షి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వైకల్యం, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ మొదలగు వారు ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. అనంతరం ఓటు వినియోగంపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఉమారాణి, డిపిఎం ,ఎపిఎం, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విబికెలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అడ్డుకున్న ఫార్మా బాధిత రైతులు

**-పోలీస్ బలగాల మధ్య సాగిన ఎన్నికల ప్రచారం**

**-అణువణువునా కిషన్ రెడ్డికి అడ్డు చెప్పిన రైతులు**

**-గో బ్యాక్ కిషన్ రెడ్డి అంటూ రైతులు నినాదాలు**

**-కొద్దిసేపు రైతులకు పోలీసులకు తోపులాట**


ఆందోళన చేస్తున్న రైతులు


రైతులను అరెస్టు చేస్తున్న పోలీసు బలగాలు

**యాచారం నవంబరు16, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని కుర్మిద్దలో ప్రారంభమైన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రచార రథాన్ని ఫార్మా బాధిత రైతులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున రైతులు నినాదాలు చేశారు. కొంతమంది రైతులు ఎమ్మెల్యే ప్రచార రథానికి అడ్డుపడ్డారు. ఎమ్మెల్యే ప్రసంగం ప్రారంభించగానే ఫార్మా బాధిత రైతులు గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతుండగా రైతులంతా అడ్డు చెప్పారు. ఆ గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు, రైతులకు పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. రైతులంతా ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు వాహానాన్ని కదలనియబోమని హెచ్చరించారు. ఓ పక్క బిఆర్‌ఎస్ శ్రేణులు, మరోపక్క రైతులు ఆందోళన చేపట్టారు. మొత్తం మీద ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ఫార్మా బాధిత గ్రామంలో ఎదురుగాలి వ్యాపించింది. ఫార్మా రైతుల ఆందోళనకు బిఆర్‌ఎస్ శ్రేణులు ఏమి చేయలేక ఆ గ్రామం నుండి వెనుతిరిగి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ఫార్మా రైతుల నుంచి వ్యతిరేక సెగ తగిలింది. ఎమ్మెల్యే ప్రచారం కోసం ఫార్మ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో బలగాలను పెద్ద మొత్తంలో మోహరించారు.

## తాటిపర్తి గ్రామంలో అక్షరాస్యతపై అవగాహన


అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ మేనేజర్

**యాచారం నవంబరు16,ప్రభాతవార్త :** తెలంగాణ గ్రామీణ బ్యాంకు,యాచారం శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకు వారు కళజాత బృందంచే బ్యాంకులోని పథకాలు,సైబర్ క్రైమ్,పిఐడిపిఐలపైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూస రమేష్,ఎంపిటిసి ముప్పిడి బాబు,పాక్స్ డైరెక్టర్ శేషికల,గ్రామస్థులు,పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి


ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి కె.ఎస్ రత్నం

**షాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త :** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని మద్దూర్, హైతాబాద్, చందన్‌వెల్లి, రుద్రారం, దేవునిగడ్డ, నాగర్‌గూడ, తాళ్లపల్లి, లక్ష్మరావుగూడ, వెంకమ్మగూడ, ఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ, మక్తగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్ గ్రామల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీజేపీకి ఓటు వేయాలని కోరారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేవెళ్ల నియోజకవర్గంలో కుటుంబ పాలన చేస్తూ పరిపాలన, అభివృద్ధి గాలికి వదిలేశారన్నారు. బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా బీజేపీకే ఉందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

## షాద్‌నగర్‌లో మత్తు పదార్థం పట్టివేత

**- ఎక్సైజ్ సీఐ అంజన్‌కుమార్ యాదవ్ వెల్లడి**

**- వాహనం సీజ్, నేరస్తుడిని రిమాండ్‌కు తరలింపు**


అరెస్టు అయిన నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్న ఎక్సైజ్ అధికారులు.

**షాద్‌నగర్, నవంబర్ 16, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో భారీ మత్తు పదార్థం పట్టివేత. ఎక్సై సీఐ అంజన్‌కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎండీపీఎస్ మత్తు పద్దార్థం అల్ప్రాజోలం, ఒక ద్విచక్రవాహనం సీజ్ చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన మీడియాకు వివరించారు. ఈ మత్తు మందు విలువ సుమారు 7.50 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. ఈ కేసులో జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ బృందం చాకచక్యంగా వ్యవహరించి నేరస్తుడిని పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందరు అప్రమత్తంగా ఉండాలని ఆయన వివరించారు.

## సరిహద్దు చెక్‌పోస్ట్ డీసీపీ తనిఖీ

**-పోలింగ్ కేంద్రం సందర్శన**

**-ప్రశాంతమైన ఓటింగ్‌కు ఏర్పాట్లు**


ఘణాపూర్‌లో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ

**ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని మల్కాజ్‌గిరి డీసీపీ డి.జానకీ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆమె గురువారం పరిశీలించారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రంగా గుర్తించిన ఈపీఎస్‌లో కేంద్రం ఆవరణలో ఏర్పాట్లపై ఆమె తగిన సూచనలు చేశారు. అంతకుమందు అవుషాపూర్ సమీపంలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్ట్‌ను డీసీపీ తనిఖీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు సిబ్బందితో మాట్లాడి అవసరమైన సూచ నలు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వాహనాలను ఆపి తనిఖీలు చేయాలని డబ్బు, మద్యం తరలింపుపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఘ ట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి, ఎస్ఐ శేఖర్, ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరేందర్‌రావు, సిబ్బంది ఉన్నారు.


చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, సీఐ మహేందర్‌రెడ్డి

# రేషన్ కార్డున్న ప్రతి ఒక్కరికి బీమా వర్తింప చేస్తాం

**-యేడాది లోపు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం**

**-స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

**-వికారాబాద్ రోడ్ షోలో మంత్రి కేటీఆర్..**


వికారాబాద్ రోడ్ షో లో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

**వికారాబాద్,నవంబర్ 16, ప్రభాతవార్త:** మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడగానే తెల్లరేషన్ కార్డు ఉన్న అందరికీ కేసీఆర్ ధీమా పేరుతో భీమా ఇస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ ను కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ వాళ్ల మాటలు నమ్మితే ఆగమైపోతామని, మన రాష్ట్రాన్ని దొంగల చేతిలో పెడదామా అంటూ ఉద్ఘాటించారు. అభివృద్ధి మా కులం, సంక్షేమం మా మతం అని అన్నారు. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కాంగ్రెస్ వాళ్ళు ఢిల్లీ వెళ్లి చెప్పాలి, మళ్లీ ఆ పాత రోజులు మనకొద్దని ఆయన పేర్కొన్నారు. సంవత్సరం లోపు పాలమూరు-రంగారెడ్డి ద్వారా కృష్ణా జలాలు తెచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. సౌభాగ్య లక్ష్మి ద్వారా అర్హులైన ప్రతి మహిళకు 3 వేల రూపాయలు సాయం అందిస్తామని అన్నారు. ప్రతి ఇంటికి సన్న బియ్యం, ఆరోగ్య శ్రీ ద్వారా రూ.15 లక్షల ఆర్థిక సాయం, అసైన్డ్ భూములున్న రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని పేర్కొన్నారు. రైతు బంధు ద్వారా 73 లక్షల మంది రైతులకు సాయం చేకూరుతుందని, 5 లక్షల రైతు భీమా వర్తింప చేయనున్నట్లు భరోసా ఇచ్చారు. అతి స్వల్పకాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అత్యంత అబివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దామని అన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో మాకు దొరికింది ఆరున్నరేళ్లసని, ఆరున్నరేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు తెలుసన్నారు. వికారాబాద్ జిల్లాను సాకారం చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలు వ్యక్తుల మధ్య కాదని పార్టీల మధ్య జరుగుతున్నాయన్నారు. కేసీఆర్ చావునోట్లో తల పెట్టి తెలంగాణను తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాదు రేటెంత..రెడ్డిగా మారిపోయారని ఆయన ఎద్దేవ చేశారు. రూ.50కోట్లతో అడ్డంగా దొరికిపోయిన ఆ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతానని కలలు కంటున్నారని మండిపడ్డారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ వాళ్ల తియ్యని మాటలు నమ్మొద్దని, మోసపు మాటలకు మోసపోతే గోసపడటం తప్పదని అన్నారు. గతంలో రూ. 200 పించ ు ఇవ్వనోళ్లు...ఇప్పుడు వేలకు వేలు ఇస్తామంటే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. మంచిగా పనిచేసే ప్రభుత్వానికి మూడోసారి అవకాశం ఇవ్వాలని, త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజల ు కోరారు. ఈ రోడ్ షోలలో మంత్రి మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల, వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థులు కాలే యాదయ్య, డాక్టర్ మెతుకు ఆనంద్, బీసీ కమీషన్ సభ్యులు ఎన్.శుభప్రదపటేల్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


కేటీఆర్ రోడ్ షోకు తరలివచ్చిన ప్రజలు

# అక్రమ వ్యాపారాల్లో రోహిత్‌రెడ్డి పేరే హైలెట్ .!

**- తాండూరులో బీసీ యువతకు ఎంతమందికి ఉద్యోగం కల్పించారు .?**

**- యువతను డ్రగ్స్, మత్తుకు బానిసలను చేస్తున్నారు**

**- బీఆర్ఎస్‌తో బీసీలకు ఒరిగిందేమి లేదు .!**

**- తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కాంగ్రెస్‌కే బీసీ జేఏసీ మద్దతు**

**- రాష్ట్ర బీసీ పోలిటికల్ జేఏసీ చైర్మన్ యుగంధర్‌గౌడ్**


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ పోలిటికల్ జేఏసీ చైర్మన్ యుగంధర్‌గౌడ్.

**తాండూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** అక్రమ వ్యాపారాల్లో తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పేరే హైలెట్‌గా వినిపిస్తుందని తెలంగాణ రాష్ట్ర బీసీ పోలిటికల్ జేఏసీ చైర్మన్ యుగంధర్‌గౌడ్ ఆరోపించారు. యువత రాజకీయాల్లోకి రావాలని, స్థానిక కర్మాగారాల్లో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్థామనే నినాదంతో ఎన్నికల్లో గెచిన ఆయన తాండూరు నియోజకవర్గంలో ఎంతమంది యువతకు ఉద్యోగ అవకాశాలో కల్పించారో బహిరంగంగా చెప్పాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, అక్రమ దందాలలో ఆయన ముందు వరుసలో ఉన్నారని, యువతను బానిసలను చేస్తున్నారని విమర్శించారు. గురువారం తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు బీఆర్ఎస్ పార్టీతో ఒరిగిందేమి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చింది కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీసీలను న్యాయం జరిగింది కాంగ్రెస్ హాయాంలోనే అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సుమారు 1200మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే.. అందులో 1100మంది బీసీ విద్యార్థులే ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లలో సీఎం కేసీఆర్ బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఉద్యోగాలు నోటిఫికేషన్‌లు ఇచ్చి పేపర్ లికేజీలతో నిరుద్యోగుల ఉసురు మూటగట్టుకున్నారన్నారు. బీసీ కార్పోరేషన్‌లకు బడ్జెట్ కేటాయించకపోవడంతో పాటు ఉన్న రిజర్వేషన్‌లను కూడా తగ్గిచి బీసీలకు ప్రాధాన్యత లేకుండా చేశారని అన్నారు. రాజకీయంగా బీలకు ప్రాధాన్యత లేదని, బీసీలను అనచివేతకు గురిచేశారని మండిపడ్డారు. రాజకీయంగా బీసీలను అణచివేస్తున్న బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. కేంద్రంలో, బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు ఒక్కటేఅని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించిందని తెలిపారు. ఎన్నికలకు ముందే బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు. బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పక్కాగా అమలు చేస్తున్నదనే నమ్మకం ఉందన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పించిన కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తామని ప్రకటించారు. బీసీలను విస్మరించిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. మరోవైపు తాండూరు ఎమ్మెల్యే ఫైలెట్ రోహిత్‌రెడ్డి తాండూరులో ఎన్నికలకు ముందు యువత రాజకీయాల్లోకి కావాలని, తాండూరు ప్రాంత సిమెంట్ కర్మాగారాల్లో యువతకు ఉద్యోగాలు ఇప్పిచే బాధ్యత నాదే అంటూ.. ఎన్నికల్లో గద్దెనెక్కిన తరువాత ఎంత మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారో బహిరంగంగా చేప్పాలని సవాల్ చేశారు. తాండూరులో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా డ్రగ్స్, మద్యంతో చిత్తు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ అక్రమదంగా బయటపడ్డా అందులో రోహిత్‌రెడ్డి పేరు మొదటగా వినిపిస్తుందని అన్నారు. అలాంటి నాయకునికి తాండూరులో బీసీ యువకులు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. బీసీలకు ప్రాధాన్యత కల్పిస్థామని హామీ ఇచ్చిన కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ రత్నమాల, పెద్దెముల్ వైస్ ఎంపీపీ మధులత, కౌన్సిలర్ నీరజా, నాయకులు బాల్‌రెడ్డి, బంటు మల్లప్ప, బంటు వేణు, ప్రభాకర్‌గౌడ్, తాండ్ర రాకేష్, హన్మంతు, కావలి సంతోష్, మాజీ కౌన్సిలర్ సోఫియా, మహిళా నాయకురాలు సౌజన్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క కెసిఆర్..100 అబద్ధాలు : మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్


మాజీ మంత్రి ప్రసాద్ కుమార్‌కు అండగా ఉంటామని నినాదాలు ఇస్తున్నా మహిళలు

**బంట్వారం,నవంబరు 16, (ప్రభాతవార్త) :** ఎన్నో ఆశలు ఆకాంక్షలతో సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో 'ఒక్క కేసీఆర్ 100 అబద్ధాలు అనే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం బంట్వారం మండలంలోని సల్బత్తాపూర్, మద్వాపూర్, నాగ్వరం, నాగ్వరంతాండా, మంగ్రాస్‌పల్లి, రొంపల్లి, బంట్వారం, గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతోమంది ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో ఒక్క కేసీఆర్ 100 అబద్ధాల అనే విధంగా పరిపాలన కొనసాగిస్తూ ఎంతోమంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యాడని మండిపడ్డారు. ఇదేకాక బంగారు తెలంగాణ అంటూ అవినీతి తెలంగాణగా మార్చారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చి ప్రతి ఇంటికి 6, గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాల ు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో తమ ప్రభుత్వం రాబోతుందని రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ప్రతి నిరుపేదలను గుర్తించి, వారికి సంక్షేమ పథకాల ు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో పదేళ్ల నుండి ప్రజలను వంచించి మోసం చేసి, ఇచ్చిన హామీలను అమలుపరచని కెసిఆర్ కుటుంబాన్ని గద్దె దించాల ని ఆయన పిలుపునిచ్చారు. గతంలో రేషన్ షాపుల్లో తొమ్మిది రకాల వస్తువులను అందిస్తుండే వారమని కెసిఆర్ వచ్చాక కేవలం దొడ్డు బియ్యం అందజేస్తూ సంక్షేమ రాజ్యం స్థాపించామని గొప్పలు చెప్పుకోవడం చూస్తే విడ్డూరంగా ఉందని అయన దుయ్యాబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ ప్రభా కర్, అగ్గనూర్ శివకుమార్, ఆలంపల్లి శ్రీనివాస్, సంగమేశ్వర్, రాధాకృష్ణ గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే : బుయ్యని మనోహర్‌రెడ్డి


ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** తాండూరులో కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరంటే ఆ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు ఇండ్లు, సాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గురువారం తాండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని సిరిగిరపేట్, ఐనెల్లి, కొత్లాపూర్, మల్కాపూర్, సంగెంకలాన్, వీరేరెడ్డిపల్లి, మిట్టబాస్పల్లి, గుంతబాస్పల్లి, సంకిరెడ్డిపల్లి, కోటబాస్పల్లి గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రచారానికి ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల ప్రజలకు అవగాహన కల్పించారు. మరోవైపు ఆయా గ్రామాలలు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హాయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, ఉపాధి కల్పించడంతో పాటు వ్యవసాయానికి సంబంధించి నీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాండూరు నియోజకవర్గంలో నిరుపేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని.. బీఆర్ఎస్ హయాంలో అవినీతి కుంబకోణంలో మునిగిపోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు అందించారని ఆరోపించారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆధరణ చూసి బీఆర్ఎస్ నాయకులకు వణుకు పుడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం విషసర్పాలతో చెలగాటం

**-అయినా అందని ప్రభుత్వ సహాయం**

**కుల్కచర్ల నవంబర్ 16,ప్రభాతవార్త :** నిత్యం ప్రతిరోజు కాలకూట విషనాగులతో సహవాసం చేస్తున్న ప్రభుత్వ సహాయం కరువైందని మొల్ల ఆజం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన ఆజం పాములను పట్టడంలో నైపుణ్యం సంపాదించాడు.అరుదైన కళను నేర్చుకోవడానికి కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాం జిల్లా ప్రాంతానికి చెందిన ఆనంద్ చిట్టి అనే గురువు దగ్గర 3నెలల శిక్షణ తీసుకున్నాడు.అనంతరం 6వేల ఖర్చు చేసి పాములు పట్టడానికి అయ్యే సామాగ్రిని సమకూర్చుకున్నాడు.పేదరికంలో మగ్గుతున్న కారణంగా వృత్తి భారమై దినదినగండంగా బ్రతుకీడుస్తు ప్రభుత్వం ఆదుకోవాలని ఆదాయం సమకూర్చే కుల్కచర్ల గ్రామ పంచాయతి పరిదిలో ఏ చిన్న ఉద్యోగం లబించినా చేయడానికి సిద్దంగా ఉన్నానని ఆశగా ఎదురుచూస్తున్నాడు.

**డ్రైవింగే జీవనోపాధి**

ఆజం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.అతని కుటుంబానికి అదే జీవనోపాది.నెలనెల వచ్చే ఆదాయంతోనే కుటుంబ పోషణ,పాములను పట్టేం దుకు వెళ్లినప్పుడు పట్టిన వాటిని సురక్షితంగా 12కిలోమీటర్ల దూరంలోని అటవి ప్రాంతంలో వదిలి పెట్టేందుకు వెళ్లినప్పుడు దాదాపు 300 రూపాయలు ఖర్చు అవుతుందని వాటిని ఉన్నదాంట్లో సమకూర్చుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సర్పాలను పట్టేటప్పుడు ఇంకొకరి సహకారం అవసరపడుతుందని దానిని సోదరుడు రషద్ తీరుస్తున్నాడని ఇప్పటివరకు ప్రభుత్వం తరుపున గాని గ్రామ పంచాయతి తరుపున గాని ఎటువంటి సహాయం లబించలేదని తెలిపారు.ఒక్కొక్కసారి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వృత్తి కొనసాగిస్తున్నానని తెలిపారు.

**ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలి**


పాములను పడుతున్న మొల్ల ఆజమ్

పేదరికంలలో ప్రతుకుతూ కూడా సమాజసేవలో పాలుపంచుకుంటున్న మొల్ల ఆజంను ప్రభుత్వం సహకారం అందించాలని గ్రామస్తులు వేడుకున్నారు.మండల పరిదిలో ఎక్కడ పాములు ఉన్నట్టు గమనించినా 6301567044నంబరుకు సమాచారం అందించాలని తెలిపారు.అరుదైన కళను కొనసాగించడం కోసం దాతలు ముందుకు వచ్చి జీవనానికి తోడ్పాటు అందించాలని తెలిపారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రారంభమైన అన్న సమారాధన కార్యక్రమం

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 16, ప్రభాతవార్త**

కూకట్‌పల్లిలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ వద్దేపల్లి రాజేశ్వరరావు ప్రారంభించారు. అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం ఇక్కడి దేవాలయంలో గత 22 సంవత్సరాలుగా మధ్యాహ్నం భిక్షతో పాటు సాయంత్రం అల్పాహార కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు సుదర్శన్‌రావు ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. గురువారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో అఖిల భారత అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యదర్శి అరుణ్ గురుస్వామిచే ధ్వజారోహణ కార్యక్రమం అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమం జనవరి 31వ తేదీ వరకు 45 రోజుల పాటు అన్న ప్రసాదాలు, అల్పాహారం, పడిపూజ, భజన కార్యక్రమాలు అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరుగుతాయని వద్దేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు.

**జిటియస్ కాలనీలో...**

**యూసుఫ్‌గూడ, నవంబర్ 16, ప్రభాతవార్త :** జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో గురువారం నుంచి అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానాన్ని ప్రారంభించారు. మాల ధరించిన అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్నదానం, రాత్రి అల్పహారం దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు దేవధాయ ధర్మదాయ శాఖ చైర్మన్ చిన్నరమేష్ తెలిపారు.ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు లక్ష్మీ, సిహెచ్ శ్రీనువాస్ గుప్త, స్రవంతి, వెంకటేశ్వర్లు, దేవేందర్ శర్మ, లక్ష్మణ్ నారాయణ మూర్తి, ఫణిందర్ శర్మ, శశికాంత్‌పాండె, తదితరులు పాల్గొన్నారు.

## మనిషిలో చలనం తెప్పించే శక్తి మనోహర్‌రెడ్డి కవితల్లో ఉంటుంది

**- కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారస్వీకర్త, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్**

నాంపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త : గంటా మనోహర్‌రెడ్డి వ్రాసే కవిత్వం చుర్రుక్కు, చమక్కుతోపాటు ఆహా... ఓహో అనిపిస్తుందని, ఎలా అనిపించినా మనిషిలో చలనం తెప్పించేశక్తి ఆయన బాగా అనుభవించి, ఆలోచించి రంగరించి వ్రాసిన 4పంక్తుల కవితల్లో ఉంటుందని, చదివిన పాఠకులందర్నీ ఆలోచింపజేస్తుందన్న కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారస్వీకర్త, ఎస్వీ విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ సమాజహితానికి సన్నిహితంగా మనోహరమైన భావజాలం, చక్కని తెలుగుభాష మనోహర్‌రెడ్డి కవితల్లో అద్భుతంగా ఉంటుందని, ప్రతీరోజు పాఠకులచేత తప్పక చదివింపజేస్తుంటాయని కొలకలూరి కొనియాడారు. తెలుగుభాషా చైతన్య సమితి, గోల్కొండ సాహితీ కళాసమితి సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో చైతన్యసమితి అధ్యక్షుడు పి.బడేసాబ్ సభాసమన్వయంలో, కళాసమితి అధ్యక్షుడు డా. అర్ధ చంద్రప్రకాశ్‌రెడ్డి సభాధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన తెలంగాణ అధికార భాషాసంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి, ఎస్వీ విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, డా. టి.కె. శ్రీదేవి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా. ఎస్.రఘు, ఆత్మీయ అతిథులు సరోజినిదేవి, డా. నాళేశ్వరం శంకరం, భైస దేవదాసు, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, దోరవేటి చెన్నయ్య, వి.గంగిరెడ్డి, రచయిత జి.మనోహర్‌రెడ్డి, పుస్తక సమీక్షకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి తదితరులతో కలిసి గంటా మనోహర్‌రెడ్డి రచించిన మినీ కవిత్వం ఘంటారావం పుస్తకాన్ని ఆవిష్కరించి రచయితను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. అనంతరం డా. ఏనుగు నరసింహారెడ్డి సవివరంగా పుస్తక సమీక్ష కావించారు. మనోహర్‌రెడ్డి స్పృశించని అంశం లేకుండా కవితలను పాఠకులకు ఆసక్తికరంగా సులువుగా అర్థమయ్యేరీతితో అందిస్తూ ఘంటారావం మినీ కవితా పుస్తకాన్ని ఆకర్షణీయంగా తీసుకువచ్చారని వక్తలు ప్రశంసించారు. సభకుముందు డా. రాధాకుసుమ నిర్వహణలో 50మంది కవులతో జరిగిన కవి సమ్మేళనం ఆహుతులను ఆకట్టుకుంది.

## ఆరాధన పురస్కారాల ప్రదానోత్సవ సభ

చిక్కడపల్లి,నవంబరు 16 ప్రభాతవార్త: ఆరాధన టీవీ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 26న నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి వివరించారు. ఇదే సభలో ఆరాధన జీవిత సాఫల్య పురస్కారాలను సీనియర్ టీవీ నటులు జీవి.నారాయణరావు, ఫిలిం యాంకర్ జెఎల్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, శ్రీశైలం యాదవ్, పొట్లపల్లి స్వరూప, పారిశ్రామికవేత్త కె.విజయలక్ష్మిలకు అందించబోతున్నట్లు వివరించారు. ఈ సభలో సాయిలలిత మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో తెలుగు-హిందీ సినీ సంగీత విభావరి ఉంటుందని వివరించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి హాజరై పురస్కారాలను అందిస్తారని, జి.హనుమంతరావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో సినీదర్శకులు రేలంగి నర్సింహారావు, పారిశ్రామికవేత్త డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి, యువకళావాహిని అధినేత లంక లక్ష్మినారాయణ, సెన్సార్‌బోర్డు పూర్వ సభ్యురాలు బీరం ఇందిరాదేవి, హెలెన్‌కెల్లర్ ఇన్సిటిట్యూట్ చైర్మన్ పి.ఉమర్‌ఖాన్, సంఘసేవకులు డాక్టర్ వి.బి.వసంతరాయులు తదితరులు పాల్గొంటారన్నారు.

## ధార్మిక సేవ చేస్తున్న వారిని గుర్తించి సత్కరించుకోవడం విశేషం

**చిక్కడపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త:** ధార్మిక సేవ చేస్తున్న వారిని గుర్తించి సత్కరించుకోసం విశేషమని వక్తలు పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ, మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవాల సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను గుర్తించి సత్కరించే కార్యక్రమం కార్యక్రమం నిర్వాహక సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వీడీ.రాజగోపాల్, అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వివిఎస్.రావు, డిఎల్.నాగరాజు ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ సందర్భం గా ప్రముఖ సంఘసేవకులు వద్దేపల్లి శివశంకరరావు-రత్న కుమారి దంపతులను ఘనంగా సత్కరించి అభినందించి సత్కరించారు. పదవడు ఉపాలయాల ఆధ్యాత్మిక క్షేత్రాన్ని బోయ పాలెంలో జాతీయ రహదారి పక్కన హరిహరక్షేత్రం, ఎంతో విశాలమైన స్థలంలో శైవ, వైష్ణవ మతాలకు చెందిన దేవతా మూర్తులు ఒకేచోట కొలువున్న క్షేత్రాన్ని అద్భుతంగా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన వద్దేపల్లి శివశంకరరావు ధన్యజీవి అని అన్నారు. అంతేకాకుండా గుంటూరు జిల్లాల్లో అత్యంత పెద్దదైన 87.3 అడుగుల ఎత్తైన అభయాంజేయ స్వామి విగ్రహాన్ని ఆలయం ప్రాంగణంలోనే ప్రతిష్టించడం అద్భుత మన్నారు. గొప్ప పారిశ్రామికవేత్తగా ఎంతో గొప్ప పేరును సంపాదించారని అన్నారు. వద్దేపల్లి శివశంకరావు మాట్లాడుతూ వీడీ రాజగోపాల్ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కారక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంద ర్భంగా వద్దేపల్లి శివశంకరరావు చేపట్టిన ధార్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలపై రూపొందించిన దృశ్యమాలిక ను ప్రదర్శించారు.

## తిరుపతి రావుకు ఆర్థిక సహాయం

యూసుఫ్‌గూడ, నవంబర్ 16, ప్రభాతవార్త : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతుగా ఆర్థిక సహాయం చేసి మరిన్ని పథకాలు సాధించేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని పర్వతనగర్ సంక్షేమసంఘం అధ్యక్షులు జాహేద్ షరీఫ్ అన్నారు. పర్వత్‌నగర్‌లో నివసించే ప్రసాద్ తేజల దంపతుల కుమారుడు ఈగల తిరుపతిరావు వెయిట్ లిఫ్టింగ్‌లో పథకాలు సాధిస్తున్నారు. ఇప్పటికే జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొన్నారు. ఇటీవల బెంగుళూరులో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని మెడల్ సాధించారు. ప్రస్తుతం వరల్డ్ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు కిజికిస్థాన్‌కు వెళ్ళేందుకు ఆర్థికంగా స్థానికంగా ఉండే జాహేద్ షరీఫ్, లక్ష్మణ్ గుప్త రాంబాబు, డానియేల్ మిత్రబృందం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా తిరుపతి రావును ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌లు ప్రత్యేకంగా అభినందించారు.